నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1
యాదాద్రిభువనగిరి
బుధవారం 09 ఆగస్టు 2023

చేనేత కార్మికులకు సన్మానం

నవతెలంగాణ -నకిరేకల్

లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ నవ్య ఆధ్వర్యంలో చేనేత జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మంగళవారం చేనేత కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, లయన్స్ క్లబ్ ఆఫ్ నవ్య నకిరేకల్ అధ్యక్షురాలు కందాల శోభా రెడ్డి, డిస్టిక్ కమిటీ చైర్మన్ వల్లం కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, డిస్టిక్ కమిటీ చైర్మన్ ఎన్ రామ్మోహన్ రావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి గ్యాట్ కోఆర్డినేటర్ బొల్లం శోభారాణి, అండెం వెంకటేశ్వర్లు, లయన్స్ కోశాధికారి ఓరాకాంతం నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్‌తో ఫోన్ రికవరీ

నవతెలంగాణ -బొమ్మలరామారం

రోడ్డుపై వ్యక్తి పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులు సీఈఐఆర్ యాప్ సహాయంతో రికవరీ చేసి మంగళవారం బాధితుడికి అందజేశారు.వివరాలు ఇలా ఉన్నాయి.. వారం రోజుల క్రితం జెళ్ల వెంకటేష్ హాజీపూర్ గ్రామం వెళ్తుండగా మార్గమధ్యలో ఫోన్‌ను పోగొట్టుకున్నాడు.అదే రోజు బొమ్మలరామారం పీఎస్ లో ఫిర్యాదు చేశాడు.సీఈఐఆర్ యాప్‌తో లొకేషన్ ట్రాక్ చేశారు. ఫోన్ యొక్క ఆచూకీ తెలియజేసి బాధితుడికి రికవరీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ఐ కృష్ణ, కానిస్టేబుల్ ఉదయ్, జనార్ధన్, నాగార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.



చౌటుప్పల్ పట్టణ సమస్యలపై ప్రజా ఉద్యమం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ సమస్యలను సీపీఐ(ఎం) బృందం పరిశీలించి, పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతోపాటు ఉద్యమ కార్యాచరణను చేపట్టనుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని గాంధీపార్కు, నాగులకుంట, 3,7,14 వార్డులు, సంత స్థలంతోపాటు వార్డుల్లోని ప్రజా సమస్యలను పరిశీలించారు. అనంతరం జహంగీర్ మాట్లాడారు. చౌటుప్పల్ పట్టణానికి పేరు తెచ్చిన గాంధీపార్కు, సంత, నాగులకుంట అధ్వాన స్థితికి చేరాయని తెలిపారు. గాంధీ పార్కు స్థలం మురికకూపంగా మారిందన్నారు. స్థలం ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని తెలిపారు. గాంధీ పార్కు స్థలాన్ని సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించాలని, పార్కును అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించి, సుందరీకరణ చేయాలని డిమాండ్‌చేశారు. దశాబ్దాలుగా పేరుగాంచిన చౌటుప్పల్ సంత దాని రూపాన్ని కోల్పోయిందని, సంత వేలం గాని, తైబజార్ గాని లేదన్నారు. సంత స్థలం పార్కింగ్ స్థలంగా మారిందన్నారు. వెంటనే హద్దులు నిర్ణయించి, సంతకు పూర్వ వైభవం తేవాలని కోరారు. నాగులకుంట కూడా ఆక్రమణకు గురై మురికికూపంగా మారిందన్నారు. డ్రెయినేజీ నీరు రాకుండా చర్యలు తీసుకొని అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. దివీస్ లాంటి సంస్థలు అభివృద్ధికి నిధులు కేటాయించామని గతంలో ప్రకటించింది కానీ అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. నాగులకుంటను మినీ ట్యాంక్‌బండ్‌గా నిర్మించాలని డిమాండ్‌చేశారు. 3,7,14 వార్డుల సమస్యలపై ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న మున్సిపల్ కార్యాలయం ముందు సామూహిక దీక్షలు చేపడుతున్నట్టు, 21వ తేదీన కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. మున్సిపల్ సమస్యలపై చర్చించేందుకు అఖిలపక్షం ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, పట్టణకార్యదర్శి బండారు నర్సింహా, కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఎర్ర ఊషయ్య, భావండ్లపల్లి స్వామి, చింతకింది పాండు, దాడి సురేందర్‌రెడ్డి, ఉష్కాగుల శ్రీనివాస్, రమేశ్, తొర్పునూరి మల్లేశం, గుండెబోయిన అయిలయ్య, జి.రమేశ్, బొమ్మకంటి కృష్ణ, చిలివేరు పెంటయ్య, గడగోటి జంగయ్య, దేవరబోయిన గోపాల్, ఎస్‌కె.మదార్ పాల్గొన్నారు.

నీలగిరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(నుడా) రహదారులు డెంజర్ జోన్స్‌గా మారాయి. తరచూ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రహదారుల డిజైన్‌లో లోపం.. అధికారుల నిర్లక్ష్యం.. వెరసి నీలగిరి రోడ్లు డెత్ స్పాట్స్‌గా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ మున్సిపాలిటీని ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. అందులో భాగంగానే రూ.వందల కోట్లతో పట్టణ సుందరీకరణ పనులు ఏడాది కాలంగా చేస్తూ వస్తోంది. ఈ పనుల్లో రహదారుల నిర్మాణం, ప్రధాన కూడళ్ల సుందరీకరణకు పెద్దపీట వేస్తోంది. అయితే నల్లగొండ పట్టణంలోని ప్రధాన కూడళ్ల సుందరీకరణ పూర్తి కాగా, రహదారుల నిర్మాణం మాత్రం ఏడాదిన్నర కాలంగా సాగుతూ వస్తున్నాయి.దీనికితోడు రహదారుల డిజైన్‌లో లోపం.. పైరవీలు, ఒత్తిళ్లకు మున్సిపల్ యంత్రాంగం తలొగ్గడం.. తదితర కారణాల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని రహదారులు ప్రమాదకరంగా మారాయి.



డెంజర్ జోన్స్...

- డెత్ స్పాట్స్‌గా నీలగిరి రోడ్లు..
- నిర్మాణంలో లోపించిన చిత్తశుద్ధి
- బైపాస్ టూ ప్రభుత్వాస్పత్రి వరకు తరచూ ప్రమాదాలు
- మరోవైపు ట్రాఫిక్ టార్చర్..

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ నుంచి క్లాక్‌టవర్ వరకు నిర్మించిన రహదారి యమ డెంజర్‌గా మారింది. దాదాపు గత నెలన్నర రోజుల్లోనే పదుల సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రధానంగా వివేకానంద విగ్రహం, ప్రసాద్ ఉడిపి హోటల్, ఎన్టీఆర్ విగ్రహం, ఎన్జీ కాలేజీ, క్లాక్‌టవర్ ప్రాంతాల్లో నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదం జరగడం పరిపాటిగా మారింది. అయితే మర్రిగూడ బైపాస్ నుంచి క్లాక్‌టవర్ వరకు రహదారి నాలుగు లైన్లకు పైగా విస్తరించడం.. రహదారిపై రబ్బర్ స్ట్రిప్స్ వేసినా ఫోర్ వీలర్ల వేగాన్ని నియంత్రించలేకపోవడం.. తదితర కారణాలతో తరచూ ప్రమాదాలు నెలకొంటున్నాయి. అసలు చిన్నపిల్లలు, మహిళలు రోడ్డు దాటాలంటే.. వణికిపోతున్నారంటే.. పరిస్థితి ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

రహదారి డిజైన్‌లో భారీ లోపాలు

మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం చేపట్టిన రహదారుల డిజైన్‌లో భారీగా లోపాలు ఉన్నట్టు తెలుస్తోంది. రోడ్లు కొన్నిచోట్ల ఇరుకుగా.. మరికొన్నిచోట్ల విశాలంగా ఉండడంతో వాహనదారులు ఒకే వేగంతో దూసుకొస్తున్నారు. దీనికితోడు రహదారుల వెంట సైడ్ డ్రైనేజీల నిర్మాణం ఇష్టారాజ్యంగా చేపట్టడం ప్రమాదాలకు కారణంగా చెప్పొచ్చు. ఉదాహరణకు క్లాక్‌టవర్ కూడలిలోని ఎస్‌బీఐ పక్కన ఉన్న స్వీట్‌హౌజ్ ముందు వరకు సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఒకలా చేసి.. అక్కడి నుంచి లతీఫ్ సాబ్ దర్గాకు వెళ్లే దారి వరకు మరోలా చేపట్టడంతో అక్కడి కార్నర్ ఇరుకుగా మారిపోయింది. ఇదిలావుంటే.. కొత్తగా నిర్మాణం చేపట్టిన రోడ్ల వెంట సైడ్ డ్రైనేజీలను అసంపూర్తిగా వదిలేయడం.. వాటిపై అక్కడక్కడ గ్యాప్ వదిలేయడం ప్రమాదాలకు దారితీస్తోంది.



మరోవైపు ట్రాఫిక్ టార్చర్

మున్సిపాలిటీ పరిధిలోని రహదారులను విస్తరించడం వల్ల దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల ఎదుట ఖాళీ స్థలం లేకుండాపోయింది. కనీసం వినియోగదారులు నిలబడేందుకు స్థలం లేదు. అయితే వినియోగదారులు తమ వాహనాలను నిలిపేందుకు స్థలం లేక రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. ఇదే సమయంలో ట్రాఫిక్ పోలీసులు ఎడాపెడా ఫొటోలు కొట్టి ఫైన్లు విధిస్తున్నారు. నిజానికి కొత్తగా నిర్మించిన రహదారి పక్కన అరఫీటు ఖాళీ స్థలం లేకుండా ఫుట్‌పాత్‌లు నిర్మించారు. దీంతో విధిలేని పరిస్థితుల్లో రహదారి ఎండింగ్‌లోని వైట్ లైన్ పక్కన ద్విచక్ర వాహనాలు ఆపినా.. ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తున్నారు. సమీపంలోనూ పార్కింగ్ స్థలాలు లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో వాహనదారులు, ట్రాఫిక్ పోలీసులకు మధ్య వాగ్వాదాలు జరిగిన దాఖలాలు లేకపోలేదు. ఇప్పటికైనా ఇటు మున్సిపల్ యంత్రాంగం.. అటు పోలీసు ఉన్నతాధికారులు స్పందించి.. ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

నోటరీ ఆస్తుల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకోవాలి

- 125 గజాలకు మించి ఉంటే స్టాంప్ డ్యూటీ చెల్లించాలి
- కలెక్టర్ అర్‌వి.కర్ణన్

నవతెలంగాణ -నలగొండ కలెక్టరేట్


పట్టణ ప్రాంతాల్లో నోటరీల ద్వారా క్రయవిక్రయాలు జరిగిన రిజిస్టర్ కాని వ్యవసాయేతర ఆస్తుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్‌మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా జి. ఓ.నం.84 ద్వారా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిందని తెలిపారు. నోటరైజ్డ్ డాక్యుమెంట్లు ఉన్న ఆస్తుల క్రమబద్ధీకరణ కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని,దరఖాస్తుతో పాటు నోటరీ డాక్యుమెంటు, సదరు ఆస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు, ఆస్తిపన్ను రశీదు, కరెంటు బిల్లు, వాటర్ బిల్లు, ఆ ఆస్తి స్వాధీనంలో ఉన్నట్టు నిరూపించే ఇతర ధ్రువపత్రాలను సమర్పించాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ దరఖాస్తుల్లో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఆస్తులు ఉంటే వాటికి జీవోలు 58, 59 (ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాల క్రమబద్ధీకరణ) ద్వారా పరిష్కారం చూపిస్తారని,లేదంటే నేరుగా పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఈ విధంగా రిజిస్టర్ చేసేందుకు 125 గజాల లోపు ఉన్న ఆస్తులపై ఎలాంటి స్టాంపు డ్యూటీ వసూలు చేయరని, అంతకు మించితే మాత్రం మార్కెట్ రేటు ప్రకారం స్టాంపు డ్యూటీ చెల్లించాలని తెలిపారు. .3000 గజాల వరకు గరిష్టంగా క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని,.అక్టోబర్ నెలాఖరు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.

స్క్రీనింగ్ కమిటీలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- జిల్లాలో హాట్ టాపిక్‌గా రాజకీయాలు
- ఉత్తమ్‌కు చోటుతో కొందరిలో హర్షం,మరికొందరిలో అసంతృప్తి

నవతెలంగాణ-సూర్యాపేట

రానున్న ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించే అత్యంత ముఖ్యమైన స్క్రీనింగ్ కమిటీలో నల్లగొండ ఎంపీ,మాజీ టీపీసీసీ అధ్యక్షులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చోటు దక్కడంతో జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఎంపిక చేసే వారిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేరు ఉండడమే ఇప్పుడు ట్రెండింగ్‌గా నెలకొంది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్‌లో ఎక్కడ లేని జోష్..కర్నాటక విజయం, బీజేపీ అంతర్గత విభేదాలు.... అధ్యక్ష మార్పుతో మారిన రాజకీయ సమీకరణాలు తమకు అనుకూలంగా మారాయనే జోష్‌లో కాంగ్రెస్‌లో ఉంది.ఈ క్రమంలో తెలంగాణ లో కాంగ్రెస్ ఎన్నికలకు సిద్ధమవుతుంది.కాంగ్రెస్ ఇప్పుడు వరస కమిటీలు వేస్తూ.. కాంగ్రెస్ మార్క్ పొలిటిల్ గేమ్ స్టార్ట్ చేసింది.ఈ జోష్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్నికలకు చాలా రోజుల ముందే అభ్యర్థులను ప్రకటించేందుకు పార్టీ రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం ఏఐసీసీ ఇటీవల వేసిన స్క్రీనింగ్ కమిటీ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఎన్నికలకు ముందు కమిటీలు సహజమే కానీ ఈ చర్చ ఎందుకు అనుకుంటున్నారా ? ఆ కమిటీలో ఓ పేరు ఇప్పుడు గాంధీభవన్‌తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుతం పెద్ద ట్రెండింగ్ అయ్యింది. ఏఐసీసీ అధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థులను ఫైనల్ చేసేందుకు ఒక కమిటీని ప్రకటించింది. ఇందులో ముగ్గురు ఏఐసీసీ నాయకులతో పాటు రాష్ట్రానికి చెందిన రేవంత్‌రెడ్డి,భట్టివిక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చోటు దక్కింది.కమిటీ ప్రకటిస్తే దాంట్లో చర్చనీయాంశం కావడానికి ఏముందని అనుకుంటున్నారా..? ఏఐసీసీ నుండి ఉన్న ముగ్గురు సభ్యులు కాకుండా రాష్ట్రానికి చెందిన వారిలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా ఉన్న భట్టి విక్రమార్కకు చోటు ఇచ్చారు.ఇది కాంగ్రెస్‌లో సహజంగా ఉండే పద్ధతి కానీ ఈ కమిటీలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చోటు ఇవ్వడం ఇప్పుడు చర్చ సాగుతుంది. ఉత్తమ్ పార్టీ మారుతారని ఇటీవలే సోషల్ మీడియాలో కొన్ని రోజులు ప్రచారం జరిగిన విషయం తెల్సిందే. ఈ వార్తను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఖండించినప్పటికీ ప్రచారం ఆగలేదు. ఇలాంటి సమయంలో జాతీయ నాయకత్వం ఆయన్ను కీలక కమిటీలో సభ్యుడిగా నియమించడమనేది అందరి దృష్టిని ఆకర్శించింది.అత్యంత ముఖ్యమైన అభ్యర్థుల ప్రకటించే స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించడం అనేది కాంగ్రెస్ మార్క్ రాజకీయమా లేక ఉత్తమ్ పార్టీ మారకుండా చేయడానికేనా అన్న చర్చ నడుస్తుంది. కాగా ఎన్నికలకు రెండు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించాలని చాలా రోజుల నుంచి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మొండి పట్టు వేసుకుని కూర్చున్నారు.కానీ విచిత్రంగా ఆయనకు ఈ కమిటీలో చోటు దొరకలేదు.ఇతర ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు కూడా ఇలాంటి కమిటీలు వేసిన అందులో మాజీ టీపీసీసీ అధ్యక్షులకు చోటు లేదు.కేవలం తెలంగాణలో మాత్రమే మాజీ టీపీసీసీ అధ్యక్షుడు అయిన ఉత్తమ్‌కు చోటు లభించడం విశేషం.ఈ నేపథ్యంలో ఉత్తమ్‌కు కీలకమైన స్క్రీనింగ్ కమిటీ లో చోటు లభించడంతో జిల్లాలో కొందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా సూర్యాపేట నియోజకవర్గంలో మాత్రం మాజీమంత్రి రాంరెడ్డి దామోదరరెడ్డి వర్గీయులు మాత్రం ఖుషీ అవుతున్నారు. ఎందుకంటే ఉత్తమ్,దామన్నల మధ్య కొన్నేండ్లుగా మంచి బాండింగ్ నెలకొంది. ఇదిగాక ఉత్తమ్‌కు కోదాడ నియోజక వర్గంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌తో నెలకొన్న రాజకీయ వైర్యం నేపథ్యంలో అక్కడ జరిగే కార్యక్రమాలకు దామోదర్‌రెడ్డిని ఆహ్వానించి ఆయనతో తొడ గొట్టించి కౌంటర్లు గట్టిగా ఇప్పించిన విషయం తెల్సిందే.అదేవిధంగా 2018 ఎన్నికల సమయంలో దామన్నకు టిక్కెట్ విషయం లో ఉత్తమ్ కూడా తనవంతు పాత్ర నిర్వర్తించారనే ప్రచారం ఆనాడు నెలకొన్న విషయం తెల్సిందే. మళ్ళీ ఇప్పుడు ప్రధానమైన అభ్యర్థుల ఎంపిక కమిటీలో ఉత్తమ్‌కు చోటు దక్కడంతో దామన్న వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలావుండగా మొదటి నుంచి కూడా ఉత్తమ్‌ను విబేధిస్తూ వస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి అత్యంత ప్రధాన మిత్రుడైనా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి వర్గీయులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మరి ఈ నేపథ్యంలో టిక్కెట్ నాది అంటే నాదంటూ పోటీ పడుతున్న దామన్నపటేల్ రమేశ్‌రెడ్డి ల వ్యవహారంలో స్క్రీనింగ్ కమిటీ ఎవరికి వరిస్తుందో వేచిచూడాలి.



జహీరుద్దీన్‌అలీఖాన్ మృతి తీరని లోటు

- మిర్యాలగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నివాళులు

నవతెలంగాణ-మిర్యాలగూడ




సియాసత్ ఉర్దూ డైలీ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్‌అలీ ఖాన్ అకాలమృతి జర్నలిస్టులకు తీరనిలోటని మిర్యాలగూడ జర్నలిస్టులు పేర్కొన్నారు.ఆయన మృతికి సంతాపంగా మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్‌క్లబ్ వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజా గాయకుడు యుద్ధనౌక గద్దర్ అంత్యక్రియలో పాల్గొన్న జహీరుద్దీన్‌అలీఖాన్ గుండెపోటుతో మృతి చెందినడం బాధాకరమన్నారు.జర్నలిస్టు వృత్తిలో అనేక ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం జర్నలిస్టులు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఖాజా హామిదోద్దీన్, జర్నలిస్టులు మహేష్ మనోజ్, నరేందర్ రెడ్డి, ఆయూబ్, అస్లాం, రామకృష్ణ, యాదగిరి, సునీల్,జయరాజు, ఉమర్, రఫీ, రవి, లతీఫ్, కట్టాబాబు, నాగేందర్, సాగర్, మహేష్, నాగభూషణం, చేగురి రాము, బంటు సైదులు, వీరబాబు, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

122 కిలోల గంజాయి పట్టివేత

అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్



జల్సాలకు అలవాటు పడిన ఇద్దరు స్నేహితులు గంజాయి రవాణా వ్యాపారం లోకి దిగి పోలీసులకు చిక్కి కటకటాల పాలైన సంఘటన మంగళవారం పట్టణంలో వెలుగులోకి వచ్చింది. కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వివరాలను అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,డీఎస్పీ ప్రకాష్ వెల్లడించారు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇర్ఫాన్, బల్వీందర్‌సింగ్‌లు వృత్తిరీత్యా డ్రైవర్లు. కాగా వచ్చే డబ్బులు కుటుంబ ఖర్చులకు,జల్సాలకు సరిపోకపోవడంతో ఏదైనా అక్రమ వ్యాపారం చేసి డబ్బులు సంపాదించుకుందామనుకుని ఢిల్లీకి చెందిన బట్టల వ్యాపారం కరన్ వీర్‌సింగ్‌తో కలిసి వైజాగ్ ఏరియాలో బట్టల వ్యాపారం చేసి గంజాయి వ్యాపారానికి పూనుకున్నారు.వైజాగ్ నుండి గంజాయిని ఢిల్లీలో అప్పగిస్తే చెరో రూ.10వేలు ఇస్తానని కరణ్ సింగ్ ఆశ చూపగా 122 కిలోల గంజాయిని హోండా సిటీ కారులో వెనుక సీటు కింద బాక్స్‌లో అమర్చుకొని కారు నెంబర్ ప్లేట్ మార్చి కోదాడ రామపురం క్రాస్‌రోడ్ చెక్‌పోస్టు వద్ద పోలీసులను చూసి కారు వదిలి వెళుతుండగా పోలీసులు చాకచక్యంతో నిందితులను పట్టుకున్నారు.వారి వద్ద నుండి రూ.20 లక్షల విలువ గల 122 కిలోల గంజాయిని, హోండా సిటీ కారు,సెల్‌ఫోన్, జీపీఎస్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు.నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కోదాడ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై సాయిప్రశాంత్, ఏఎస్ఐ ఆనంద్‌నాయక్ ,హెడ్ కానిస్టేబుల్ జాన్, రాంబాబు తదితరులను అభినందించారు.

నాసిరకం పనులతో బ్రిడ్జి నిర్మాణం

- లబోదిబోమంటున్న ప్రజలు

నవతెలంగాణ-చిలుకూరు

నాసిరకం పనులతో బ్రిడ్జిల నిర్మాణం చేయడం వలన అనేక నష్టాలు సంభవిస్తాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి చినరాములు అన్నారు.మంగళవారం మండలంలోని మాధవగూడెం గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు.మాధవగూడెం గ్రామపరిధిలోని ఎన్ఎస్పీ కాలువపై రూ.1.15కోట్లతో నూతన బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతున్నదన్నారు.దీని నిర్మాణంలో అనేక అవకతవకలు జరుగుతున్నప్పటికీ ఎన్నెస్పీ అధికారులు, ప్రజాప్రతినిధులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిర్మాణ విషయంలో సపోర్టుగా స్ట్రక్చర్స్ నిర్మాణం చేయకుండా 50 ఏండ్ల నిర్మించినట్టుగా మట్టిమీద బ్రిడ్జి నిర్మాణపనులు చేపట్టారన్నారు.ఇది ఏసమయంలోనైనా కూలిపోయే ప్రమాదం ఉందన్నారు.ఇప్పటికైనా నాణ్యంగా బ్రిడ్జి నిర్మాణపనులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మాధవగూడెం కార్యదర్శి గద్దపాటి కిరణ్, రాంపంగు రాము, ములకలపల్లి కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పోతునూరులో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-పెదవూర



మండలంలోని పోతునూరు గ్రామంలో మంగళవారం నార్కట్‌పల్లి కామినేని వైద్యులచే ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించారు.నరాల డాక్టర్, ఆర్థో పెడిక్ డాక్టర్, కంటి వైద్య నిపుణులు,రోగుకు ఉచిత పరీక్షలు, అన్నిరకాల టెస్టులు నిర్వహించారు. మోకాల్లు, ఒంటినొప్పులు, జాయింట్‌పెయిన్స్, కడుపులో ఇబ్బంది,కాళ్లు తిమ్మిర్లు రావడం, కంతులు, గడ్డలు వరిబీజం, హెర్నియ ,హైడ్రోసిల్, గర్భసంచి గాల్బ్లాడర్,స్టోన్స్ కిడ్నీ వాపు, కిడ్నీ రాళ్ల ఆపరేషన్,పీసీఓడీ సమస్యలు ఉన్న వారంతా శిబిరానికి వచ్చారు..దాదాపు 300 మంది రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని పాలేరు మూసీ వాగుల నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనుమతులు లేకుండా మంగళవారం ఉదయం తరలిస్తుండగా సమాచారం అందడంతో మొల్కపట్నం సమీపంలో పట్టుకున్నారు.



ఐఐటీ విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాద్ ఐఐటీ కంది విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ జరిపించి నిజాలు తెలుసుకొని చర్యలు తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్‌నాయక్ కోరారు.మంగళవారం ఆయన విలేకర్లతో గత నెల 17 న మిర్యాలగూడ విద్యార్థి దనవత్ కార్తీక్,అదే ఐఐటీ కళాశాల నుండి అదృశ్యమై ఆత్మహత్య చేసుకున్నాడని, సోమవారం మరో విద్యార్థి మామైత నాయక్ అదే కళాశాల హాస్టల్ గదిలో ఉరేసుకుని మృతి చెందిందన్నారు.విద్యార్థులపై కళాశాలల ఒత్తిడి పెరుగుతుందని తెలుస్తోందని నివారించాలని కోరారు.ఈ.సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు శంకర్, బాల్యానాయక్, బాలాజీ,రమేష్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

•మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-వేములపల్లి

కట్ట ఎల్లారెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని సల్కునూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కట్ట ఎల్లారెడ్డి(90) మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఎల్లారెడ్డి పార్టీ నిర్మాణానికి,ఉద్యమాలకు ఎంతో కృషి చేశారన్నారు.ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.అంతకుముందు మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పుట్ట సంపత్, సైదులు, వేణు,భిక్షం, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యకు ప్రాముఖ్యత

•కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యకు ప్రాముఖ్యత పెరిగిందనీ కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని రాజన్నగూడెం జెడ్పీహెచ్ ఎస్‌లో ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 నుండి 10వ తరగతి బాల బాలికలకు బ్యాగులు, స్టడీ మెటీరియల్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమావత్‌రవి, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, ఎం.రామారావు, యాదయ్య, సింహాద్రి, గణేష్, సరిత, బీఆర్ఎస్ నాయ కులు వైస్ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, నాగబోయిన వెంకటేశ్వర్లు,బి.రాజశేఖర్‌రెడ్డి,ఫైసల్‌అలీ పాల్గొన్నారు.



గృహాలక్ష్మీ పథకానికి గడువు పెంచాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును కేవలం మూడు రోజులు మాత్రమే పెట్టడంతో లబ్ధిదారులు కార్యాలయంలో ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన లబ్దిదారుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తు గడువు తేదీని ఈనెల చివరి వరకు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, సమితి సభ్యులు రామలింగం, షర్ఫుద్దీన్, వెంకన్న, వైష్ణవి, అనసూర్య, గోవిందా, నాగులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన మెస్‌చార్జీలు అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-హాలియా

పెంచిన సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేశ్ మాట్లాడారు.సీఎం కేసీఆర్ సంక్షేమ హాస్టళ్లో వసతి గృహాలకు, గురుకులాలకు కస్తూర్బా బాలికల పాఠశాలలకు మెస్ చార్జీలు పెంచుతున్నామని చెప్పేసి పత్రిక ప్రకటన మాత్రమే ఇచ్చేసి విద్యార్థుల కడుపులో మాడుస్తున్నారున్నారు. రాష్ట్రంలో మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న 5,117 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న విద్యార్థులకి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ కమిటీ సభ్యులు ఆలేటి చందు, ఖమ్మంపాటి సాయి దోసపాటి నవీన్, అరవింద్, హనుమంతు, కృష్ణ,జగన్ తదితరులు పాల్గొన్నారు.



యూఎస్‌పీఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హాలియా

సీపీఎస్ రద్దు, బదిలీలు, ప్రమోషన్‌లతోపాటు ఇతర ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12 న జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నాలు, సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం కోరారు. మండలకేంద్రంలోని ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కేంద్రం ఆయన ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఎంఈఓ బాలునాయక్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ చినపాక వెంకటేశం, జిల్లా కార్యదర్శి రాచమల్ల రమాదేవి, సీనియర్ యూటీఎఫ్ నాయకులు కోడుమూరి వెంకట్రాంరెడ్డి, బానాల వెంకటేశ్వర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ అనుముల మండలం అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మచ్చ సునీత, కట్ట మధు, కోశాధికారి సలిగంటి ప్రతాప్,నూకబత్తిని సురేష్, షరీఫ్, లలిత్ మోహన్, లూసి మేరి, కట్టెబోయిన సౌజన్య కంచర్ల సౌమ్య, జ్యోతిబాల, దుస్సా మహేశ్వరి, రమాదేవి,సూర్యకళ, నాగలక్ష్మి , స్వర్ణలత, సృజన, సులోచన తదితరులు పాల్గొన్నారు.


హాలియాలో..

మర్రిగూడ: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.భిక్షమయ్య, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు పి.పరమేశ్వరి మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం .వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు పి. స్వప్న నారాయణరెడ్డి, శ్రవణ్ కుమార్,వెంకటరమణ, వెంకటేష్, యాదయ్య, మంజు శ్రీ, సుధారాణి ,కవిత మృణాళిని,హేమలత, శ్రీలత, మీనాకుమారి, శశికళ,వనజ, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో మహాధర్నా పోస్టర్‌ను ఎంఈఓ బాలాజీనాయక్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్పీఎస్సీ నాయకులు బక్కా శ్రీనివాసాచారి, చిన్న వెంకన్న, కట్ల మధుసూదన్, సాలమన్, కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు కనీసవేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులకు జీఓ నెం: 60 ప్రకారం నెలకు రూ.19 వేలివ్వాలని ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జీపీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్‌అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాంపల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి పల్లేటి హరికృష్ణ, అబ్బనబోయిన వెంకటయ్య, యాదగిరి, స్వామి, మరియమ్మ, గణేష్ ఊశయ్య, ఎల్లయ్య, అరుణ, జయమ్మ, సులోచన, సబిత, లక్ష్మయ్య, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టీకాలతోనే 'వ్యాధుల' నిర్మూలన

•3 విడతలు, 14 టీకాలు

•12 వరకు తొలి విడత కార్యక్రమం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మానవాళికి సంక్రమించే అంటువ్యాధులు, ఇతర వ్యాధుల నుండి సురక్షితంగా ఉండాలంటే అది టీకాలతోనే సాధ్యం.టీకాలు మానవ శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించి రోగాల బారిన పడకుండా చేస్తాయి. ఆరోగ్యంగా ఉంచుతాయి. అందుకే వైద్య ఆరోగ్యశాఖ సర్వజన ఆస్పత్రులతోపాటు అన్ని ఆసుపత్రులలో నిర్దేహిత రోజులలో,ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా గర్భిణీలు, 19 సంవత్సరాల లోపు వారికి టీకాలు(రొటీన్ వ్యాక్సిన్) వేస్తుంది. సకాలంలో వీటిని పొందని వారు ఎవరైనా ఉంటే సమాజ ఆరోగ్య సంరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 2016లో మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గతంలో 6 రకాల టీకాలను వేసేవారు. ప్రస్తుతం రోగ నిరోధక శక్తిని పెంచేందుకు టీకాల సంఖ్యను కు 14 పెంచారు. వీటిలో గర్భిణీలకు సంబంధించి రెండు టీకాలు ఉన్నాయి. సమయానికి వీటిని పొందని వారి కోసం ఏడాదికి మూడు విడతల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నల్లగొండ జిల్లాలో సోమవారం నుండి ఈనెల 12 వరకు మొదటి విడత కార్యక్రమం కొనసాగుతున్నందున గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టీకాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



తొలి విడతలో కార్యక్రమాలు...

పుట్టిన బిడ్డ నుండి వివిధ వయస్సు గల చిన్నారులకు ప్రతి బుధ, శనివారాల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో టీకాలను వేస్తారు. సూచించిన సమయంలో టీకాలు తీసుకొని చిన్నారులు, గర్భిణీల కోసం ఈ ఏడాది నల్లగొండ జిల్లాలో మూడు విడతల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మొదటి విడత ఆగస్టు నెలలో ఉండగా రెండో విడత సెప్టెంబర్ లో మూడో విత అక్టోబర్ లో నిర్వహిస్తున్నారు. తొలి విడతలో జిల్లాలో ఉన్న 41 పిహెచ్సిలు, 257 సబ్ సెంటర్లలో, 1466 మంది ఆశాలు కార్యక్రమంలో పాల్గొని సర్వే చేసి టీకాలను వేయనున్నారు. ఈసారి 548 మంది గర్భిణులు, 0 -2 వయసు గల 1575 మంది చిన్నారులకు, 2- 5 ఏళ్ల వయసుగల 3035 మంది చిన్నారులుటీకాలు వేసున్నారు.

టీకాలు, రకాలు...

వయస్సును బట్టి చిన్నారులకు, గర్భిణులకు టీకాలు వేస్తారు. గర్భిణులకు (టి డి) టెటనస్ అండ్ డిప్తీరియా టీకా వేస్తారు. చిన్నారులకు బీసీజీ, హెపటైటిస్ - బి, ఓపివి, రోటా వ్యాక్సిన్, పెంట వాలెట్ వ్యాక్సిన్, పిసివి, ఐపివి, ఎంఆర్, జెఈ, డిపిటి, తదితరుల వ్యాక్సిలను ఇస్తారు.

వ్యాధులు లేని సమాజం నిర్మిద్దాం...

ఎండి. అబ్దుల్ జమీర్ (జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, నల్లగొండ)

చిన్నారులకు సకాలంలో టీకాలను వేయించి వ్యాధులు లేని సమాజానికి దోహదపడాలి. ఐదు సంవత్సరాల లోపు ఏడు రకాల టీకాలను విధిగా వేయించాలి. పుట్టగానే 6, 10, 14 వారాలకు, 9 నెలలకు, 16 నెలలకు, 5, 10, 16,సంవత్సరాల చిన్నారులకు టీకాలు వేస్తారు. ఈ టీకాలు చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించి వ్యాధులను అరికడతాయి. ఈనెల 7 నుండి 12 వరకు జిల్లాలో మిషన్ ఇంద్ర దానుష్ కార్యక్రమంలో భాగంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని టీకాలు వేయించుకోవాలి.

వ్యవసాయగణన కీలకం: కలెక్టర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గత సంవత్సరం వ్యవసాయ గణన చేయాల్సి ఉండగా పలు కారణాలతో వాయిదా వేశారు. ఈ నెలలో గణనను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ ఆదేశాల ననుసరించి ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వ్యవసాయ శాఖ ఏ.డి.లు,మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,డిప్యూటీ గణాంక అధికారులు,మండల ప్రణాళిక,గణాంక అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ స్థితిగ తులు తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి ప్రణాళిక, సామాజిక ఆర్థిక విధాన రూపకల్పనకు వ్యవసాయ కీలక మని, వ్యవసాయ గణన ను కేంద్ర ప్రభుత్వం అయిదేళ్లకు ఒకసారి నిర్వహిస్తోందని అన్నారు.వ్యవసాయ గణన ద్వారా కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న వ్యవసా యగణనలో సామాజిక వర్గాలవారీగా రైతుల సంఖ్య, సన్నకారు,చిన్నకారు,పెద్ద రైతుల వివరాలు,సాగు విస్తీర్ణం, ఏయే పంటలు పండిస్తు న్నారు. నీటి వినియోగం, ఏయే యంత్రాలు అం దుబాటులో ఉన్నాయి,కౌలు రైతులు, సాగు నీటి వనరులు ఇలా వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని సేకరించనున్నారు. భూ కమతాల వారీగా సర్వే చేస్తున్న అధికారులు రెవెన్యూ గ్రామాన్ని యూనిట్గా తీసుకుంటారని తెలిపారు.వ్యవసాయ గణన క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా చేపట్టి వాస్తవ వివరాలు సేకరించాలని అన్నారు .వ్యవసాయ గణనకు కమిటీ ఏర్పాటు చేసినట్లుజిల్లాస్థాయిలో కలెక్టర్ చైర్మన్, సీపీఓ కన్వీనర్, మెంబర్ గా జిల్లా వ్యవ సాయాధికారి ఉంటారని తెలిపారు.ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక యాప్లో నమోదు చేయాలని, ఉప గణాంక, మండల గణాంక ప్రణాళిక అధికారులు సాంకేతిక సలహాలు ఇచ్చి సకాలంలో పూర్తి చేసేలా సూచనలు అంద చేయాలని అన్నారు.నేటి నుండి మొదటి దశ గణన చేపట్టి ఈ నెల 16 లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు అంతా డిజిటల్లోనే సకాలంలో పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి సుచరిత,జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సంగీత లక్ష్మి, సహాయ సంచాలకులు ముత్యం పాల్గొన్నారు.

క్రీడాపోటీల నిర్వహణకు యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఆమోదం

•ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

2023- 24 విద్యా సంవత్సరంలో 30 క్రీడ అంశాలలో అంతర కళాశాలల, అంతర విశ్వవిద్యాలయాల పోటీల నిర్వహణకు,మహాత్మా గాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆమోదం. తెలిపింది. మంగళవారం మహాత్మా గాంధీ ఉపకులపతి ఆచార్య చోలెట్టి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ ఈ విద్యా సంవత్సరానికి గాను 30 క్రీడాంశాలలో పోటీల నిర్వహణకు ఆమోదం తెలిపారు. విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉపేందర్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలపై సభ్యులు కులం కుశంగా చర్చించిన పిదప ఆమోదం తెలిపారు. విద్య తో పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను, సహకారం సంఘజీవనం వంటి అంశాల్లో మెరుగుపరిచేందుకు విశ్వవిద్యాలయం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ఉప కులపతి తెలిపారు. విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ , డిగ్రీ కళాశాలలు సైతం ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. మొదట అంతర కళాశాలల క్రీడల పోటీలు నిర్వహణ అనంతరం మెరుగైన ప్రతిభ కనపరిచిన విద్యార్థులను విశ్వవిద్యాలయ ప్రతినిధులుగా, అంతర విశ్వవిద్యాలయ పోటీలు, ఖేలో ఇండియా పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.



నూతన యంత్రం ప్రారంభం

. క్రీడా ప్రాంగణాలను సిద్ధపరిచే నూతన యంత్రాన్ని .ఉపకులపతి ఆచార్య చోలెట్టి గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు, ఓ ఎస్ డి ఆచార్య అలువాల రవి, ఆచార్య బి సరిత, పాలకమండలి సభ్యులు డాక్టర్ కొప్పుల అంజిరెడ్డి, డాక్టర్ కౌతా శ్రీదేవి, అధ్యాపకులు డాక్టర్ రమావత్ మురళి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, వ్యాయామ కళాశాలల ప్రిన్సిపాల్స్, వివిధ కళాశాలల పీడీలు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఆదేశాలను వెనక్కు తీసుకోవాలి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

పాఠశాలల్లోకి అనుమతిని నిరాకరిస్తూ విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన ఆదేశాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ,కెజీబివి,మోడల్ స్కూల్స్ లోకి డిఇఓ అనుమతి లేకుండా లోనికి వెళ్లడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం విచారకరమన్నారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికీ యూనిఫామ్ ఇవ్వలేదని, ఆశ్రమ పాఠశాలలో, కెజిబివిలు పాఠ్యపుస్తకాలు రాలేదని, మధ్యాహ్నం భోజనం నిధులు లేవు, టీచర్ పోస్టులు భర్తీ కాలేదనిపేర్కొన్నారు. విద్యాశాఖ డైరెక్టర్ నూతనంగా జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశం లో యశ్వంత్, మహేష్ ,నిశ్వంత్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో కార్మికులతో కలిసి దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 9 ,10 తేదీల్లో క్విట్ ఇండియా దినోత్సవ స్ఫూర్తితో జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయ ముందు జరిగే మహాపడావ్ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమ్లానాయక్, కార్యదర్శి వెంకటయ్య, శంకర్, చందు, కిషన్, బాలు, పత్య, హతీరాం, యాదయ్య పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ముగింపు

నవతెలంగాణ-మాడ్గులపల్లి

మండలకేంద్రంలో మంగళవారం ఎఫ్ఎల్ఎన్ ఆంగ్ల శిక్షణ ముగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, నోడల్ అధికారి లక్ష్మణ్‌నాయక్,,మాడుగులపల్లి కాంప్లెక్స్ చైర్మెన్ నర్సింహానాయక్, ఆంగ్లం జిల్లా రీసోర్స్‌పర్సన్ బాలు,మండల సోర్స్‌పర్సన్స్ శ్రీనివాస్‌రెడ్డి,విజయలక్ష్మి, ఉపాధ్యాయులు రామచంద్రు, సుదర్శన్‌రెడ్డి, దయాకర్,రవూఫ్, ఇఫ్టేకర్‌అలీ, ఇంతియాజ్,ప్రభాకర్‌రెడ్డి, పద్మ,జుబేదాభేగం,రేణుక,మమత,సరిత,శివశంకర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,వెంకటయ్య,వెంకటేశ్వర్లు,వెంకన్న,నర్సయ్య,రాజేశ్వర్ రెడ్డి,కృష్ణ,యశోద, నిర్మల,స్రవంతి,కల్పన, గాయత్రిదేవి,కంప్యూటర్ ఆపరేటర్ నాగభూషణాచారి, సీఆర్పీలు వెంకన్న, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.





సంక్షేమహాస్టల్లో తీరు మారకుంటే ఉద్యమిస్తాం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సంక్షేమ హాస్టల్స్ నిర్వహణ లోపభూయిష్టంగా ఉందని నల్లగొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో సమస్యలు వర్ణనాతీతమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. సంక్షేమ హాస్టల్లో తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం నల్లగొండ ఎస్టి సంక్షేమ హాస్టల్ ను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడారు. హాస్టల్లో సమగ్ర సర్వే నిర్వహించి విద్యార్థులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు భోజనమే తప్ప టిఫిన్ తెలియదని, నీళ్ల చారు ఒకే రకమైన కూరగాయల కాలం వెళ్లదీస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, వర్షపు నీరు నిల్వ ఉండి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. కండ్ల కలకలు వస్తున్నాయని వెంటనే విద్యార్థులకు మెడికల్ చెక్ అప్ చేయించి సరియైన మందులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని తాటికల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన పాలడుగు మహేష్ మృతుని కుటుంబానికి టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్ వీరమ్మ , కారింగు ఆంజనేయులు , కారింగు రమేష్ , గంగా దేవి అశోక్ , పొల్లగాని మల్లయ్య , పొల్లగాని జానయ్య , పొల్లగాని శంకర్ , కొరిమి యాదయ్య , సిరికొండ రాజేష్ , పొల్లగాని సైదులు , ముచ్చపోతుల వెంకన్న ఉన్నారు.



యూఎస్‌పీసీ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో జరిగే మహాధర్న పోస్టర్ ను యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎడ్ల సైదులు,బి.వెంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి,సత్వరమే అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యుఎస్‌పిసి జిల్లా నాయకులు వై.మధుసుదన్ రెడ్డి,పెరుమాళ్ళ వెంకటేశం,టి.నర్సింహమూర్తి,యాకూబ్ ఆలీ,కే శ్రీనివాస్,పి.తిరుమలయ్య,ఆర్ రాకేష్,ఆర్.రఘు,టి భూపాల్,ఎం నాగరాజు బి సైదులు,ఏ శంకర్, నర్సింహచారి, పి.గోపాల్, బి.వేణుగిపాల్, యాదగిరి, జి.భద్రయ్య, సిహెచ్.రవీందర్, జి.శంకరయ్య, కె.రవి కుమార్, అంజయ్య జనార్దన్ రెడ్డి, జయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మైనర్లు వాహనాలు నడపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని నల్గొండ ట్రాఫిక్ సీఐ డేనియల్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్,సెల్ ఫోన్ వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసి తెలియని వయసులో పిల్లలు వాహనాలు నడుపుతు ప్రమాదాలకు గురి అవుతారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లితండ్రుల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐలు తుడి సుధాకర్, సత్యనారాయణ, పాఠశాల డైరెక్టర్లు యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, త్రిమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటికి కాంగ్రెస్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో 4 వ రోజు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీకార్యక్రమంలో భాగంగా మంగళవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వహక కార్యదర్శి దైద రవీందర్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.పట్టణంలోని 6, 17 వ వార్డులో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు యండి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , వంటేపాక సతీష్, చనగోని రాజశేఖర్ గౌడ్ , నర్సింగ్ మహేష్, దైద సురేష్ , జావిద్, వంటెపాక నక్షత్ , పట్టేటి వెంకటేష్, చనగోని నాగరాజు , వంటెపాక ప్రసాద్ , శేఖర్ , సాయి,శ్రవణ్ , గిరి , ముషం రమేష్ , జానీ , నల్గొండ మహేష్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.



భూముల క్రమబద్ధీకరణ కోసం ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-కోదాదరూరల్

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 84 తేదీ.26.7.2023 ననుసరించి వ్యవసాయేతర భూములలో ఇంటి నిర్మాణం కలిగి ఉండి లేదా ఖాళీ స్థలం వున్న రిజిస్ట్రేషన్ లేని భూములను క్రమబద్ధీకరించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.125 గజాలలోపు స్థలంఉంటే ఉచితంగా రెగ్యులరైజేషన్ చేయుట జరుగునని,కోదాడ పట్టణంలో నోటరీల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయేతర భూములను రెగ్యులర్ చేసుకునేందుకు మీ సేవ కేంద్రాలలో ధరఖాస్తు, నోటరి డాక్యుమెంట్లు,లింక్ డాక్యుమెంట్లు, ఇంటిపన్ను రశీదు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లు, తదితర పత్రాలు సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు..125 గజాల కంటే ఎక్కువ ఉంటే స్టాంపు డ్యూటీ చెల్లించి ఉండాలన్నారు.

నేడు కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేడు కలెక్టరేట్ ముట్టడిని కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ విజ్ఞప్తి చేశారు.మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన హమాలీకార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ హమాలీ సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ఒగ్గు శ్రీను, భీంపంగి వెంకన్న, కోటసైదులు, ఒగ్గు ఎల్లయ్య, వెంకన్న, ఆనంద్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ట్రాన్స్‌పోర్ట్ రంగంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న డ్రైవర్,క్లినర్స్,మెకానిక్‌లకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ పబ్లిక్,ప్రయివేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎం.రాంబాబు డిమాండ్ చేశారు.ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో ప్రజలకు రవాణా చేయడం, సరుకులను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేరవేయడంతో ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు.కార్మికులు ప్రమాదానికి గురైతే రక్షణ లేదన్నారు.ఆటో,ఇతర ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని, పెరిగిన ఇన్సూరెన్స్ ధరలు తగ్గించాలని,యాక్సి డెంటల్ బీమా రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచాలని కోరారు.మండల,పట్టణ కేంద్రాలలో ప్రభుత్వమే ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ జిల్లా నాయకులు మేకబోయిన శేఖర్, రణపంగు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేట్ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రవ్యాప్తంగా ప్రయివేట్ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించాలని తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వేల ప్రయివేట్ పాఠశాలలో 4 లక్షల మంది ఉపాధ్యాయులు 30 లక్షలకు పైగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు.తక్కువ జీతాలతో రోజుకు 8 గంటల నుండి 12 గంటలకు పైగా పనిచేస్తూ,రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం శ్రమిస్తున్నారన్నారు.విద్యార్థుల భవిష్యత్ కోసం,వారి విద్యాభివృద్ధి కోసం,వివిధ బోర్డు పరీక్షలు,పోటీ పరీక్షల్లో రాణించడం కోసం, ఉపాధ్యాయులు ఎంతో కష్టపడుతూ ఫలితాలను రాబడుతున్నారన్నారు.రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం,తక్కువ జీతాలతో అధికంగా పనిచేస్తూ అర్థాకలితో అలమటిస్తున్న ప్రయివేట్ ఉపాధ్యాయులను ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు.



ఎమ్మెల్యే సైదిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామమైన లాల్‌లక్ష్మీపురాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినందుకు బీఆర్ఎస్ నాయకులు పర్వతం పరమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు మంగళవారం ఆ గ్రామస్తులు పాలాభిషేకం చేశారు.ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంజాయి సైదులు పర్వతం లక్ష్మయ్య, అనంత రాంబాబు, కటికోల నాగయ్య అనంతు రాజు, ఎడవెల్లి నరేష్, బాణాల రాంబాబు, రత్నం, శ్రీరామ్, ఎస్‌కె.గౌస్, రామస్వామి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ అభివృద్ధికి కృషి చేయాలి

- డీఐఈఓ జానపాటి కృష్ణయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలని డీఐఈఓ జానపాటి కృష్ణయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఆయన మాట్లాడారు.కళాశాలలో సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థుల సంఖ్య పెంచాలని మెరుగైన విద్యా బోధన విద్యార్థులకందించాలన్నారు.ఖాళీగా ఉన్న కెమిస్ట్రీ లెక్చరర్ పోస్ట్ మంజూరు చేయాలని అధ్యాపకులు డీఐఈఓకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాకేందర్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఈద్గా నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులు మంజూరు

నవతెలంగాణ-చింతలపాలెం

మండలపరిధిలోని దొండపాడు గ్రామంలోని ముస్లిం మైనార్టీ సోదరుల చిరకాల కోరిక అయిన ఈద్గా నిర్మాణం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని రూ.10 లక్షలు నిధులను మంజూరు చేశారని సర్పంచ్ అన్నపురెడ్డి పద్మా వెంకటరంగారెడ్డి అన్నారు. మంగళవారం ఈద్గా నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, జెడ్పీటీసీ చంద్రకళా సైదిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రంగాచారి, దొండపాడు పీఏసీఎస్ చైర్మెన్ కలగొట్ల కోటిరెడ్డి, దొండపాడు ఉపసర్పంచ్ మార్తాల నర్సింహారావు, బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు మధిర రంగారెడ్డి, మధిర వెంకటరెడ్డి, నెమలిపురి శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

తడి, పొడి సాగు విధానంతో అధికదిగుబడులు

నవతెలంగాణ-అర్వపల్లి

వరిలో అధిక దిగుబడులు తడి,పొడి సాగు విధానంతోనే సాధ్యమని కెనడా దేశానికి చెందిన జాన్ అంబ్లర్,డైరెక్టర్ ఫోల్ నేషన్ జమ్మికిచ్ చికెన్ మ్యాక్స్ ఫ్రాలన్, ఎంపీపీ మన్నెం రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని అడివెంలలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి గౌస్మియా అధ్యక్షతన జరిగిన రైతులకు తడి,పొడి సాగు విధానంపై జరిగిన అవగాహనా సదస్సునుద్దేశించి మాట్లాడారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం వల్ల వ్యవసాయంలో నీటి సమర్థ యాజమాన్య పరిస్థితులను పాటించడం ఎంతో అవసరమన్నారు.వరి పొలంలో అతి ప్రమాదకర వాతావరణ కాలుష్యానికి కారణమైన మీథేన్ విషవాయువును విడుదల కాకుండా నివారించవచ్చని సూచించారు. రైతులు కోఆర్డినేటర్లకు సహకరించి సాగు విధానాన్ని పాటించాలని కోరారు ఈకార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సీసీఎక్స్‌నిరోజు మహంతి,మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి,సర్పంచ్ పెరుమాళ్ళ పద్మావెంకటయ్య, మండల వ్యవసాయాధికారి శశిధర్‌రెడ్డి, స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ జీషాన్‌అలీ, సీసీఎక్స్ వైస్‌ప్రెసిడెంట్ నర్సింహారెడ్డి, కన్సల్టెన్సీ అశోక్ రాజేష్, వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజరు బానోతు యాకుబ్‌నాయక్, మత్స్యశాఖ చైర్మెన్ పిట్టల జానయ్య, వివిధమండలాల కోఆర్డినేటర్స్ బంటుయాదగిరి,పొడిశెట్టి సైదులు, తొట్ల ఉపేందర్, కొండకాని సూర్యప్రకాష్, రైతులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...

తిరుమలగిరి : రైతులు తడి,పొడి పద్ధతి ద్వారా వరిని సాగు చేయాలని స్వామి వివేకానంద వైస్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి, డైరెక్ట్ ప్లాంటేషన్ జాన్‌అంబ్లర్. స్టెపిన్ పారెన్ అన్నారు.మండలంలోని తాటిపాముల గ్రామం శ్రీరాంతండాలో తడి,పొడి పద్ధతిలో వరిసాగుపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, సీసీఎస్ కన్సల్టెంట్ పాండు అశోక్, సూర్యాపేట జిల్లా మేనేజర్ జిషన్‌అలీ, సూపర్‌వైజరు యాకుబ్‌నాయక్ పాల్గొన్నారు.



అర్వపల్లిలో...

దాతల సహాయం అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

పేద పిల్లలకు విద్య దూరం కాకూడదని అందుకు దాతల సహకారం అభినందనీయమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇదే పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసిన విశ్రాంత మమకారంతో కౌసల్య దేవి కుమారుడు సత్యనారాయణరెడ్డి తండ్రి జ్ఞాపకార్థం యాస రాంరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.60 వేల విలువగల చైర్స్‌ను,టెన్త్ విద్యార్థులకు స్టడీమెటిరీయల్‌ను, 50మందికి క్రీడాదుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ,ఎంపీటీసీ పన్నాల రమాదేవి, విద్యా కమిటీ చైర్మెన్ పిట్టల కళమ్మ, ఎంఈఓ రాములునాయక్, ఇన్‌చార్జి హెచ్‌ఎం హన్మంతరావు, ఐజేయూ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ కృష్ణవేణి, పాల్గొన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో అధికలాభాలు

ఉద్యానవన శాఖ అధికారిణి స్రవంతి

నవతెలంగాణ-తుంగతుర్తి

వ్యవసాయరంగంలో అనేక మార్పులు తేవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించడంతో తుంగతుర్తి పరిసర ప్రాంతాలలో చాలామంది రైతులు ఆయిల్ ఫామ్ తోటలు పెంపకం పై దృష్టి సాధించారని ఉద్యానవన శాఖ అధికారిణి స్రవంతి అన్నారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని ఆరు మండలాల్లో సుమారు 1200 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగుతున్నాయన్నారు.ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించడం కోసం అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ సాగు చేసిన రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను వివరిస్తూ రైతులకు ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వైపు దృష్టి సారించేలా అధికారులు కృషి చేస్తున్నారన్నారు. క్లస్టర్ పరిధిలోని ఆరు మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుతుందని రైతులకు సబ్సిడీపై డ్రిప్ మరియు కావలసిన పరికరాలను మొక్కలను అందించడం జరుగుతుందని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీపై డ్రిప్ సౌకర్యం బీసీలకు 90శాతం, ఓసీలకు 80శాతం రాయితీపై అందిస్తున్నట్టు తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న రైతులకు సంవత్సరానికి రూ.2100 ఎరువుల వాడకం కోసం, అంతరపంటలు సాగు చేసినట్టయితే మరో రూ.2100 ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.ఆయిల్‌ఫామ్ తోటలు నాలుగేండ్ల నుండి కాపులోకి వస్తాయని మొదటగా ఐదు నుండి ఏడు టన్నుల దిగుబడి వస్తుందని, ఏడు సంవత్సరాల తర్వాత 12 నుండి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుందన్నారు.తుంగతుర్తి క్లస్టర్ పరిధిలో పతంజలి కంపెనీ వారు మొక్కలు సరఫరా చేశారని,పంట కూడా వారే కొనుగోలు చేస్తారని తెలిపారు.ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా లాభం పొందవచ్చునని ,ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లస్టర్ పరిధిలో సాగు చేసిన తోటలన్ని ఆరోగ్యంగా ఉన్నాయని, ఏపుగా పెరుగుతున్నాయని, సలహాలు,సూచనలు చేస్తున్నామన్నారు.






పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాదరూరల్

ప్రతిఒక్కరూ పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలని డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో నవతెలంగాణ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన అమ్మకాలను డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు.పుస్తక పఠనం వలన గొప్ప మేధావులు, శాస్త్రవేత్తలు తయారవుతారన్నారు.మంచి నడవడికతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలన్న పుస్తక పఠనంతోనే సాధ్యమవుతుందన్నారు.అనంతరం గ్లోబల్ స్కూల్ పాఠశాల విద్యార్థులకు పబ్లిక్ క్లబ్ వారు పుస్తకాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు వక్కావంతుల నాగార్జున, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి వల్లూరి రామిరెడ్డి, మాజీ అధ్యక్షులు మేకల వెంకటరావు, వైస్ ప్రెసిడెంట్ తీగల కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ యలమందలనర్సయ్య, క్లబ్ సభ్యులు రాయపూడిచిన్ని, విద్యాసాగర్, తిరుమలగిరి రాధాకృష్ణ, రిటైర్డ్ ఎంపీడీఓ పుప్పాలకృష్ణమూర్తి, గణపవరం గ్రంథాలయ చైర్మెన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, అడ్వకేట్ మల్లికార్జున్ పాల్గొన్నారు.



పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-కోదాదరూరల్

పోరాటం ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలో టౌన్ బజార్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నూతన అగ్రిమెంట్ చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ టౌన్ బజార్ హమాలీ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన వేతన అగ్రిమెంట్ చేసుకొనుటకు 4 రోజులుగా ఓనర్స్‌కు, కార్మిక సంఘం నాయకులకు చర్చలు జరిగాయనిన్నారు.చర్చల్లో హమాలీ కార్మికులు సిమెంటు ఎగుమతి దిగుమతి రేటు గతంలో30 శాతం ఉన్నదాన్ని 45 శాతానికి పెంచుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ముత్యాలు, ఓనర్స్ వెంకటేశ్వరరావు, శేషు,రామారావు, శ్రీను, గోవిందరావు, కార్మికులు రాముడు, లింగయ్య, కాటయ్య, శ్రీను, వెంకన్న ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దర్ లేని లోటు తీరనిది

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా యుద్ధనౌక గద్దర్ అమరత్వం మరువలేమని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు న్యాయవాది తల్లమల్ల హసేన్ అన్నారు.సోమవారం రాత్రి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం రైతు బజార్ వద్ద ప్రజాస్వామ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలేసి కొవ్వొత్తులు వెలగించి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గద్దర్ త్యాగాలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దహన సంస్కారాలు అధికార పూర్వకంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, సీపీఐ నాయకులు దంతాల రాంబాబు, తొగరిమురళి, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర నాయకులు మాధవరెడ్డి, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మల్లేష్, తెలంగాణ సామాజిక న్యాయ వేదిక నాయకులు యాతాకుల సునీల్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు మాంద్ర మల్లయ్య యాదవ్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు నారబోయిన వెంకట్ యాదవ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు గుండాల సందీప్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్: జిల్లాకేంద్రంలోని ధర్మ భిక్షంభవన్‌లో గద్దర్ చిత్రపటానికి సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పూలమాలలేసి నివాళు లర్పించారు.సీపీఐ నాయకులు అనంతుల మల్లేశ్వరి, ,బొమ్మగాని శ్రీనివాస్,ఖమ్మంపాటి రాము, చామల అశోక్, నిమ్మలప్రభాకర్, రేగట్టె లింగయ్య, తొగిటి మురళీ పాల్గొన్నారు.



అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి ంచారు.కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, సెక్రెటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు బోలిశెట్టి కృష్ణయ్య, సంధ్యారాణి,గడ్డం వెంకట సూర్యరెడ్డి, విజయలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఓరుగంటి కృష్ణమూర్తి,వీరేపల్లి రామారావు, పెద్ది శేషు పాల్గొన్నారు.



13న చలో కోరుట్లను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

పద్మశాలీలకు రాజ్యాధికార సాధన కోసం ఈ నెల 13న కోరుట్లలో రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించే పద్మశాలి రాజకీయ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చలమల్లనర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు పిషిక వీరయ్య, మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, మహిళా అధ్యక్షురాలు కనుకుంట్ల శారదాదేవి, జిల్లా కార్యదర్శి దూలం నగేష్, ఎంపీటీసీ పొన్నం వెంకన్న, మిర్యాల గోపాలకృష్ణ, యలగందుల సుదర్శన్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మిట్ట కోల యుగంధర్, కస్తూరి కిషన్, పున్న వెంకన్నబల్నే క్రాంతి కుమార్, యన్నం ఉమ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



అభ్యసనా సామర్థ్యాలు తప్పక సాధించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు అభ్యసనాసామర్థ్యాలను తప్పక సాధించాలని ఎంఈఓ భూక్యా సైదానాయక్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరురోజుల నుండి జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రతి తరగతి గదిలో ప్రతి విద్యార్థి అన్ని విషయాలకు సంబంధించిన అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించుకునే విధంగా విద్యా బోధన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఎల్ఎన్ మోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, మల్లెల ఉదయశ్రీ, డీఆర్పీ శ్రీనివాస్, ఆర్పీలు సీహెచ్.నర్సింహారావు,జక్కుల జయరాం, సురేష్, దేవుడు, సీఆర్పీ సైదులు,రమేశ్, బ్రహ్మం పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

మోతె : విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాల వలన మేధస్సు మెరుగుపడుతుందని సర్పంచ్ పానుగోటి నర్సింహారావు అన్నారు.మండలపరిధిలోని కూడలి గ్రామంలో విద్యార్థులకు అభ్యసన మౌలిక భాష గణిత పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగయ్య,హెచ్ఓ సత్యనారాయణ, ఉపాధ్యాయులు నాగమణి,రమేశ్, నాగరాజు పాల్గొన్నారు.

సివిల్ ఎస్ఐ ఉద్యోగం సాధించిన మౌనిక

నవతెలంగాణ-కోదాదరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన మారెళ్ళ మౌనిక సివిల్ ఎస్ఐ ఉద్యోగం సాధించింది. గ్రామానికి చెందిన మారెళ్ళ మాల్యాద్రి వెంకట నరసమ్మ దంపతుల కుమార్తె మౌనిక బాల్యం నుండి చదువులో ముందుండి ఉన్నత విద్యలు అభ్యసించింది. తండ్రి కాపీ మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఉన్నత ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో కష్టపడి చదివి ఎస్సైగా ఎంపికైంది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మౌనికను అభినందించారు.



నవతెలంగాణ
యాదాద్రిభువనగిరి
4
బుధవారం 09 ఆగస్టు 2023

గృహలక్ష్మిదరఖాస్తుల గడువు పెంచాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులే గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ గడువు ఇవ్వడం దారుణమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటి జాగా ఉన్న వారందరికీ , అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ లబ్ది చేకూర్చాలని , దరఖాస్తు దారుని ఫారములు గ్రామ కార్యదర్శి ద్వారా తీసుకోవాలని కోరారు. గ్రామంలోని రిజిస్ట్రేషన్ అయి ఉన్నా ప్లాటు లేదా గ్రామకంఠంలో ఉన్న ప్లాట్లకు అవకాశం కల్పించాలనొ పేర్కొన్నారు. వెంటనే గృహలక్ష్మి దరఖాస్తులకు ఈ నెల 20వ తేదీ వరకు గడువు పెంచాలని కోరారు.

విదేశీ చదువుకోసం రూ.10 లక్షల ఆర్థిక సహాయం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

విదేశాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కీం ద్వారా వలిగొండ మండలం వర్కట్ పల్లి గ్రామానికి చెందిన గంధమల్ల వినోద్ కుమార్ కు రూ.10 లక్షలా 10 వేలు మంజూరయ్యాయి. మంగళవారం ఆ విద్యార్థి తండ్రి బాలయ్యకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోచెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డి ఖబర్దార్

- దొర అహంకారపు మాటలు మానేయ్
- డాక్యుమెంట్ ఫోర్జరీ నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా
- పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ఆలేరులో బహుజనులు రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వ లేకుండా ఆలేరు ఎమ్మెల్యే భర్త గొంగిడి మహేందర్ రెడ్డి షాడోగా వ్యవహరిస్తూ అసత్యఆరోపణలు చేస్తున్నారని ఇప్పటికైనా వాటిని మానేయకుంటే ఆలేరు నియోజకవర్గంలో ఉన్న బహుజనులు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా చేస్తారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య హెచ్చరించారు.మంగళవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఆత్మకూరు మండలం మోరిపి రాలలో దళిత బంధు లబ్దిదారులు తన వద్దకు వచ్చి తమను అధికార పార్టీ నాయకులు లంచాలతో పీడిస్తున్నారని చెప్పుకోగా ప్రభుత్వ అవకతవకల పై తాను మాట్లాడితే గొంగిడి మహేందర్ రెడ్డి మాత్రం బీసీ బిడ్డలను చూడకుండా దురాహంకారంతో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.20 ఎకరాల డాక్యుమెంట్ ఫోర్జరీ చేశారని దానిని 80 ఎకరాలకు మార్చామని అసత్యఆరోపణలు చేస్తున్నారని ఆరోపణ నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. పెన్సిల్ తో డాక్యుమెంట్‌ను మార్చమని చెప్పడానికి సిగ్గు లేద అని ప్రశ్నించారు .రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారంతోపాటు రైతులకు న్యాయం చేయాలని ధర్నాలు చేస్తే నమోదైన కేసులను మార్చి చూపిస్తున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గంలో భూదందాలు చేసేది గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.బహుజనుల మధ్య చిచ్చుపెట్టేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారన్నారు. నా కులం వారి తో నన్నే తిట్టిస్తున్నారని ఇలాగే వ్యవహరిస్తే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోవడం ఖాయం అన్నారు. ఒక వేళ నన్ను చూపిస్తే నాలుగు వేళ్ల ఆయనే చూపిస్తాయని దుయ్యబట్టారు.గొంగిడి దంపతులు యశోదలో చికిత్స చేసుకుంటే తాము మాత్రం అంబులెన్సుతో ప్రజలకు సేవ చేసామన్నారు .చరిత్రలు గురించి మహేందర్ రెడ్డి మాట్లాడుతుంటే విచిత్రంగా ఉందని ఇద్దరు చరిత్రలను ఆలేరు ప్రజలు గమనిస్తున్నారు..గతంలో తనకు సినిమా చూపిస్తానని మాట్లాడిన సందర్భం ఉందని 2023లో ఏవరికి సినిమా చూపిస్తారో తెలుస్తుందన్నారు. ఈ సమావేశం లో పీసీసీ నాయకులు మధుసూదన్ రెడ్డి ,ఎంపీపీలు చీర శ్రీశైలం ,అశోక్, తండ మంగమ్మ ,జెడ్పిటిసి నరేందర్ గుప్తా ,మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు ,ఏలూరు రామ్ రెడ్డి , శంకర్ నాయక్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ ,గుండు నరసింహ గుడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు..

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల వెల్లువ

నవ తెలంగాణ- భువనగిరి/భువనగిరి రూరల్

తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి ఈనెల 8వ తేదీ నుంచి పదవ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో గ్రామస్తులు దరఖాస్తు ఎక్కడ చేసుకోవాలని విషయంపై తర్జనభజనపడ్డారు. చివరకు తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని చెప్పడంతో ప్రజలు పెద్దసంఖ్యలో కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు చేసుకుంటున్నారు. సొంత లేక అసైన్డ్ లేక ప్రభుత్వ భూమి ఉండి ఇల్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు అందించే గృహలక్ష్మి పథకం కోసం ఎన్నడూ లేనంత మంది ఆశిస్తున్నారు.దరఖాస్తుల ఫారం కోసం జనరల్ స్టోర్లు, జిరాక్స్ షాపులు, కిటకిటలాడుతున్నాయి.ఒక దరఖాస్తు ఫారం ను రూ. ఐదు నుండి రూ. 20 వరకు అమ్మకాలు చేస్తున్నారు. జిల్లాలోని మీ సేవలో కులం ఆదాయ ధ్రువీకరణ పత్రాలను కోసం సుమారు మంగళవారం రోజు



3000 పైచిలుకు మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు వాటిని నిర్ధారణ చేయలేక సరైన సమయంలో ఇవ్వలేక తలలు పట్టుకుంటున్నారు. దరఖాస్తు ఫారం పై ఫోటో అంటించాలని కోరడంతో ఫోటో స్టూడియోలు కూడా కిటకిటలాడుతున్నాయి. ఆధార్, ఇంటి పన్ను, ఎలక్ట్రికల్ బిల్లు, రేషన్ కార్డ్, జిరాక్స్ పత్రాలు అడగడంతో వాటి కోసం జిరాక్స్ ల వద్ద మహిళలు పెద్ద ఎత్తున కనబడ్డారు.

గృహలక్ష్మి పథకంపై అవగాహన కల్పించని అధికారులు

గృహలక్ష్మి పథకానికి కేవలం మూడు రోజులు సమయం ఇవ్వడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వై న్స్ టెండర్లకు 15 రోజుల సమయం ఇచ్చారని, పేదల గుడి విషయంలో మూడు రోజుల సమయం ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. వైన్స్ కు 15 రోజులు గృహలక్ష్మికి మూడు రోజులు అనే విషయం పై సోషల్ మీడియాలో నటిజెన్లు ఎక్కువగా ట్రోల్ చేస్తున్నారు. సోషల్ మీడియా ప్రభావంతో ప్రభుత్వానికి కొంత చెడు ప్రజాహారం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దరఖాస్తు గడువును మరో 15 రోజుల పాటు పెంచాలని కోరుతున్నారు.

చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్‌చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ కోసం సమరభేరి సైకిల్ యాత్ర మంగళవారం చౌటుప్పల్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సైకిల్‌యాత్రకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని చాకలి అయిలమ్మ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో సైకిల్ యాత్ర నిర్వహించినట్టు తెలిపారు. చౌటుప్పల్‌లో సుమారు 1500 మంది విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని తెలిపారు.చండూరు బహిరంగసభలో చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పటి వరకు శంకుస్థాపన చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు 5177 కోట్ల రూపాయలను విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. చౌటుప్పల్ మోడల్ స్కూల్‌కు 65వ నెంబర్ జాతీయ రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు రోడ్డు నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్రకమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్ర అనిల్, వనం రాజు, మండలకార్యదర్శి పల్లె శివకుమార్, డీవైఎఫ్ఐ మండలకార్యదర్శి పల్లె మధుకృష్ణ, బృందం సభ్యులు ఎల్.రాజు, చింతల శివ, మేకల జలంధర్, ఉదయ్, వెంకటరమణ, రాజేశ్, వంశీ, సాయి, గణేశ్, మనోజ్‌కుమార్, రుద్రగోని మధు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్

వలిగొండ : విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న చలో



కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి సైకిల్ యాత్ర నాలుగవ రోజు మంగళవారం వలిగొండ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంకోసం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. పరిష్కారం కాకపోతే హైదరాబాదులో ఉన్న ప్రగతి భవనికి ముట్టడిస్తామని మెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ యాత్ర బృందం జిల్లా కార్యదర్శి వనం రాజు, జిల్లా అధ్యక్షులు బుర్ర.అనిల్ కుమార్ , స్థానిక ప్రజా సంఘాల నాయకులు, సిర్పంగి స్వామి,కల్కురి రామచందర్, గాజుల ఆంజనేయులు,కవిడే సురేష్,దొడ్డి భిక్షపతి లు స్వాగతం పలికి శాలువాలతో యాత్ర బృంద సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు మెడబోయిన మమత,మండల కార్యదర్శి వేముల నాగరాజు, చింతల శివ లావుడియా రాజు, మండల నాయకులు బత్తిని కాటంరాజు వీర రాహుల్ తదితరులు పాల్గొన్నారు .

అమరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు ఉద్యమించాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు



నవతెలంగాణ- వలిగొండ

కష్టజీవుల కోసం , కల్లుగీత కార్మికుల హక్కుల కోసం, సమ సమాజ స్థాపన కోసం పనిచేసి అమరులైన అమరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మికులు . యువకులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు, జిల్లా అధ్యక్షుడు రాగీర్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరుల యాదిలో సభ రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. బహుజన వీరుడుసర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది నాయకులు కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిపిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వాలు కొన్ని హక్కులు కల్పించాయన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లు గీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పని చేయాలన్నారు.ఈ నెల 2 బొలగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుండి ఈ నెల18 న సర్వాయి పాపన్న 373 వ జయంతి వరకు జరిగే ఈ అమరుల యాది యాత్రలో అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి గాజుల ఆంజనేయులు, మండల సంఘం గౌరవాధ్యక్షులు రేకల లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పల్సము స్వామి, వలిగొండ పట్టణ సొసైటీ అధ్యక్షులు కొండూరు అంజయ్య, వలిగొండ మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందం, మండల కమిటీ సభ్యులు బందరపు ధనంజయ్య, మద్దెల మారయ్య గాజుల వెంకన్న, మల్లేశం,పబ్బు స్వామి, భత్తు ల నరసింహ, బత్తుల వెంకటేశం, నారాగోని శంకర్,తండ వెంకటేష, నారగోని పబ్బు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ఎంఈఓ శ్రీధర్‌ను తొలగించాలని వినతి

నవతెలంగాణ- భువనగిరి

ఆలేరు మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వి.శ్రీధర్‌ను మండల విద్యాధికారి అదనపు బాధ్యతలనుంచి తొలగించాలని కోరుతూ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిరియాల దామోదర్, మెతుకు సైదులు మాట్లాడుతూ ఆలేరులోని శ్రీనివాసపురం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులుగా శ్రీధర్ ,గుండాల మండలంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నప్పుడు అక్కడ ఉన్న మండల విద్యాధికారి పదవి విరమణ చేసినప్పుడు నిబంధనలకు విరుద్ధంగా మండల విద్యాధికారిగా పై అధికారుల నుంచి ఎటువంటి ఉత్తర్వులు లేకున్నప్పటికీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. 28-7-2017 నుండి గుండాల మండల విద్యాధికారిగా నిబంధనలకు విరుద్ధంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారన్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీ అయినటువంటి మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు, వలిగొండ, రామన్నపేట మండలాలకు మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు ఇచ్చారని తెలిపారు.తన అధికారాన్ని ఉపయోగించుకొని తన పరిధిలోని మండలాల ఉపాధ్యాయులను వాళ్లకు అనుకూలమైన పాఠశాలలకు అక్రమ డిప్యూటేషన్లు చేశారని ఆరోపించారు. అనధికారికంగా, నిబంధనలకు విరుద్ధంగా మండల విద్యాధికారిగా కొనసాగుతున్న శ్రీధర్‌ను వెంటనే అదనపు బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

ఆలేరు నుండి కొలనుపాక వెళ్లే దారిలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్



నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు నుండి కొలనుపాక వెళ్లే రహదారిలో హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రమాద సూచిక బ్యానర్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రహదారి గుండా విద్యార్థులు, ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారన్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా బ్రిడ్జిపై నుండి నీళ్లు ప్రవహిస్తుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి హై లెవెల్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొనగిరి గణేష్, జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ కుమార్, ఎల్గల శివ, మాటూరు సుశాంత్ పాల్గొన్నారు.

గీత కార్మికునికి గాయాలు



నవతెలంగాణ- మోటకొండూర్

ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి గీతకార్మికుడు జారీపడడంతో గాయాలైన సంఘటన మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కార్మికునికి గాయాలు ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బోడిగే సత్తయ్య గౌడ్ సాయంత్రం తాటిచెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన భువనగిరి ప్రభుత్వ ఏరియాస్పత్రికి తరలించారు. గాయపడిన గీత కార్మికునికి ఎక్సైజ్ శాఖ నుండి ఎక్స్ గ్రేషియా అందజేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ బొలగాని జయరాములు కోరారు.

సర్వర్‌పాషాకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి.సర్వర్ పాషా తండ్రి హసన్మియా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా నాయకులు పాపకారి లక్ష్మీకాంత్ రెడ్డి మంగళవారం సర్వర్ పాషా, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ నాయకులు తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డును ఆయన సందర్శించి, వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలనీలోని సమస్యలను పరిష్కారం చేస్తానన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కరిస్తానన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలుచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుల్తాన్ రాజు, ఎమ్‌డి.బాబాషరీఫ్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, తాడూరి శిరీషపరమేశ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, పాశం సంజయ్‌బాబు, ఉడుగు మల్లేశ్‌గౌడ్, గుణమోని మల్లేశ్, చెవగోని వెంకటేశ్‌గౌడ్, మహేశ్‌గౌడ్, గంజి రామచంద్రం పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

మైనార్టీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో మైనార్టీ బంధు పథకం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. డి.నాగారం గ్రామానికి చెందిన సలీమ్‌ఖాన్, కొయ్యలగూడెం గ్రామానికి చెందిన మున్నీ బేగం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షులు ఎమ్‌డి.బాబాషరీఫ్, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, కౌన్సిలర్లు సుల్తాన్ రాజు, తాడూరి శిరీషపరమేశ్, నాయకులు ఉడుగు రమేశ్‌గౌడ్, పస్తం గంగరాములు పాల్గొన్నారు.

కండ్లకలక పట్ల జాగ్రత్త తప్పనిసరి



నవతెలంగాణ- ఆలేరుటౌన్

కండ్ల కలక పట్ల ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకొని, అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ, ప్రయివేటు వైద్యులు కోరుతున్నారు. ఇటీవల పట్టణంలో బాలికల హాస్టల్ గురుకుల సంక్షేమ హాస్టల్, ఆర్‌పీఆర్‌పీ తో పాటు, పాఠశాలల్లో విద్యార్థులకు కండ్లు ఎర్రబడడంతో పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. వైరస్ నీటి కాలుష్యం, టవల్స్ చేతి రుమాలతో వైరస్ దరి చేరుతుందని వైద్యులు చెబుతున్నారు. దుస్తుల వల్ల ఒకరి నుండి మరొక్కరికి వ్యాపిస్తుందంటున్నారు. జాగ్రత్త చర్యలో భాగంగా కండ్లజోడు ధరించాలని, కండ్లకలక వచ్చిన వారికి దూరంగా ఉండాలని , కండ్లలోకి కండ్లు పెట్టి చూడవద్దని, వ్యాధి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకున్నట్టయితే కలక దరిచేరదని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రసాదరావు తెలిపారు. కండ్లు ఎర్రబడడం, వాయడం , దురద, మంటలు, అంటుక పోవడం, ఎ లం త ం చూడకపోవడం కంటి లక్షణాలు కలిగి ఉంటాయి. దురద , మంట రూపంలో ఉన్నట్లయితే స్థానిక ఆసుపత్రిలో ఇంజక్షన్ తీసుకోవాలన్నారు. కళ్ళలో పసుపు పచ్చడి ఊసులు కట్టి అంటుకుపోతుంటే చీము కారుతున్నట్లు లెక్క, ఇన్ఫెక్షన్ పోవడానికి చుక్కల మందు రోజుకు రెండు నుండి ఐదు వరకు చుక్కలు వేసుకోవాలని తెలిపారు. చేతులు, కాళ్ల రోజుకు 10 నుండి 15 సార్లు కడుక్కోవాలని, నలుపుకోకూడదని, కండ్లలో శ్రమ కలిగించే పనులు తగ్గించాలని . ఫోన్ విపరీతంగా చూడడం, టీవీ చూడడం మానేయాలన్నారు. మంచినీళు ,, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు ఎక్కువ తీసుకున్నట్లయితే కండ్లకు మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని వైద్యులు డాక్టర్ ప్రభాకర్ తెలిపారు.

ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -భువనగిరి రూరల్



మండలంలోని తాజ్‌పూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు పలు చోట్ల అభిమానుల కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, టేకులసోమారం గ్రామంలో సాధన వికలాంగుల ఆశ్రమం అన్నదానం, రాయగిరిలో అనాథాశ్రమంలో అన్నదానం, తాజ్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం, జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, బి ఆర్ ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు. అశోక్,పండుగ కిరణ్, ఎస్ కే యాకూబ్ ,ఎస్ కే ఐమద్, ఉడుతరాజు, గంజి సందీప్, దేవునూరి భాస్కర్ ,బీట్కూరు బిక్షపతి, చంద్రగని వెంకటేష్, గుల్లని కొండల్, పండుగ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరు టౌన్



ఆలేరు మున్సిపాలిటీ లోనిసాయి గూడెం గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసినందుకు మంగళవారం సాయి గూడెం రెండవ వార్డ్ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు బీదని బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీతనుఘనంగా సన్మానించారు. అభినందనలు తెలుపుతూ పులబోకే అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ,ఎ. బాలస్వామి, కౌన్సిలర్ బి. రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. వెంకటేష్, పాల ఉత్పత్తిదారుల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బైరి మహేందర్, భీమ గాని నర్సింహులుపాల్గొన్నారు.

జహీరుద్దీన్ అలీఖాన్‌కు సంతాపం

నవతెలంగాణ - భువనగిరి

జర్నలిస్ట్ సియాసత్ మానేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ మృతి కి సంతాపంగా కాంగ్రెస్ మైనార్టీసెల్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి జిల్లా మైనార్టీ చైర్మెన్ షేక్ మజాహర్ పాషా బబ్లు మాజీ వక్ఫ్ బోర్డు సభ్యులు మొహమ్మద్ షరీఫ్ ,టీపీసీసీ మైనార్టీ విభాగం మొహమ్మద్ రఫీ యుద్దీన్ గౌరీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కారం కొండ వెంకటేష్, వర్ల్సల కృష్ణ యాదవ్, ఈరోపాక నరసింహ, పడగల ప్రదీప్ రేణుక, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిట్టా మల్లారెడ్డి , పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ బాబా, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ,ఈఎస్ఐ పిఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు గ్రామపంచాయతీ కార్మికులు లింగస్వామి స్వామి యాదగిరి శశికళ రజిత బాబు శైలజ నవీను శంకరయ్య లక్ష్మమ్మ శారద రాణి సరిత అమృత నరసింహ బొందయ్య శ్రీశైలం పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీకార్మికులు చేపట్టిన సమ్మెకు కూనూరు ఎంపీటీసీ, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్ సంఘీభావం తెలిపారు. రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బొల్లేపల్లి స్వామి, ఐలయ్య, శంకర్,ఎల్లేశ్, పెంటయ్య,కోటేష్, రేణుక,అనిత, బుజ్జమ్మ లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవ తెలంగాణ - అడ్డ గూడూరు

నూతన తహసీల్దార్ శేషగిరిరావును మంగళవారం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ ,షేక్ లతీఫ్, షేక్ గున్నావళి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఇంటి స్థలాలు ఇవ్వాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



భువనగిరి :భువనగిరి పట్టణంలో రెవెన్యూ అధికారులు గుర్తించిన డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని లేకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హెచ్చరించారు మంగళ వారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 మందికి ఇంటి స్థలాలు లేవని ప్రభుత్వమే జాబితా తయారు చేసిందన్నారు. మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూమి ఖాళీ స్థలాలు ఉన్నాయన్నారు. ప్రతి కుటుంబానికీ 120 గజాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ , జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య ,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ , పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, పట్టణ నాయకులు చింతల పెంటయ్య ,బద్దం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

12న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

మర్రిగూడ:మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 12న ఉదయం 11 గంటలకు ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గృహలక్ష్మి పథకం దరఖాస్తు గడవు పెంచాలి

చండూరు : గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించాలని సీపీఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన చండూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత తొమ్మిదేండ్లుగా ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆశ చూపి మోసం చేస్తూ వస్తుందని ఆరోపించారు. గృహలక్ష్మి పథకానికి మూడు రోజుల గడువు ఇవ్వడం సరిపోదని గడువు 30 రోజులు ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో దోటి వెంకన్న, గంటా రమేష్ యాదయ్య శ్రీను, ప్రవీణ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

నకిరేకల్:త్వరలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ కోరారు మంగళవారం నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీను గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ , జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు జిల్లా డాకయ్య, నాయకులు పుట్ట వెంకన్న, తాటికొండ రామూర్తి, పాలడుగు నగేష్, మైల శ్రీనివాస్, అప్పం అంజయ్య, నారగొని వెంకటేశ్వర్లు, గుర్రం నాగచంద్రు, సింగిరెడ్డి శ్యామ్ రెడ్డి, పెండం చంద్రమోహన్, మిరియాల యాదగిరి పాల్గొన్నారు.

మానవ హక్కుల క్లబ్ సమావేశం

ఆలేరుటౌన్:పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం మానవ హక్కుల క్లబ్, మానవ హక్కుల విద్య బోధన, బాలల హక్కుల విద్య బోధన అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ అలివేలు , సూపర్‌వైజర్ పర్వైజర్ ఉమా , హెచ్ఎం నారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ పూల నాగయ్య, ఉపాధ్యాయులు రవీందర్ నాయక్ , ఉభయ తెలుగు రాష్ట్రాలకు కోఆర్డినేటర్ అంబేద్కర్ , స్టేట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు , జిల్లా టీం లీడర్ మమతా , సోమ నరసయ్య, గైడర్స్ శేఖర్, బాలమణి, సంగీత, రవీంద్ర చారి, యశోద, మండలంలోని వివిధ పాఠశాలలోని 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలి

మోత్కూరు:మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోత్కూరు వెనుకబడి ప్రాంతంగా ఉండి అభివృద్ధికి నోచుకోవడం లేదని, మోత్కూరు పెద్ద మండలం అయినప్పటికీ గతంలో రామన్నపేట నియోజకవర్గంలో, ప్రస్తుతం తుంగతుర్తి నియోజకవర్గంలోచివరి మండలంగా ప్రాధాన్యం లేకుండా పోయిందన్నారు. అనంతరంతహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ఇన్చార్జి అనంతుల దేవాంజీ, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు బీసు సత్తయ్య, చిప్పలపల్లి మల్లేష్, బీసు మల్లిఖార్జున్, పట్బారి అంజయ్య, బీసు భాషా, ఎర్రవెల్లి కృష్ణ, అయోధ్య, నర్సయ్య,వై.నాగేశ్వర్, లింగయ్య, బీసు యాదగిరి, ఎర్రవెల్లి మధు, లక్ష్మీనారాయణ, నాగమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పులిచర్లను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ–పెద్దవూర

పులిచర్లను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని పులిచర్ల గ్రామంలో నిర్వహించిన మండల సాధన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారారు.పులిచర్లను నూతన మండలకేంద్రంగా ఏర్పాటు కోసం మండల సాధన సమితి ఆధ్వర్యంలో గతంలో రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు కూడా అందజేశామ న్నారు. ఇప్పుడు కొత్తగా గుడిపల్లి, మండలం, పూల్య తండా, సంగారం గ్రామాలు కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు వచ్చాయని తెలిపారు. పెద్దవూర మండలంలో పులిచర్లకు అతి సమీపంలో ఉన్న ఉట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, కోమటి కుంటతండా, పోతునూరు, పర్వేదుల, పోలేపలి, జయరాంతండా, పీఏపల్లి మండలంలోని పెద్దగుమ్మడం, నర్లంగితండా, ఎల్లాపురం, గడ్డమీదితండా, పెద్దగట్టు, బూడిదగట్టు, వంటి పంచాయతీ పులిచర్ల దగ్గరగా వున్నాయ న్నారు.మొత్తం జనాభా పరంగా 24,000 ల వరకు, 18000 లకు పైగా ఓటర్లు వున్నారు.మండల కేంద్రానికి కావాల్సిన అన్ని అర్హతలు, హంగులు కలిగి ఉందని తెలిపారు.ఎస్‌బీఐ బ్యాంకు, ఉన్నత పాఠశాల, సబ్ స్టేషన్,ఇంగ్లీష్ మీడియం స్కూల్,గిరిజన సంక్షేమహాస్టల్, వసతి గృహం, గ్రంథాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్, రోడ్డు రవాణా సౌకర్యాలు, మండల కార్యాలయాలకు సరిపడా ప్రభుత్వభూములు ఉన్నాయన్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు పొందిన మేజర్ గ్రామ పంచాయతీ పులిచర్లఅని,ఐనప్పటికీ అంగట్లో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్లు మండల యోగ్యతలు ఉన్నప్పటికీ మండలం ఏర్పాటు చేయక పోవడం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు దండ మనోహర్‌రెడ్డి, బనావత్ శంకర్ నాయక్, ఎంపీటీసీ దేవసాని పుల్లారెడ్డి, కిషన్‌నాయక్, తోడిమ సుధాకర్‌రెడ్డి,గజ్జెల లింగారెడ్డి, రవినాయక్,వెంకటయ్య,వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

నల్గొండకలెక్టరేట్:మతోన్మాద శక్తులు విద్వేషాలు, ఉద్రిక్తతలు రెచ్చగొట్టడం ద్వారా ప్రజల మధ్యన ఐక్యతను విచ్చిన్నం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయం లో జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం. బి. నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో రామ జన్మభూమిని ఆయుధంగా చేసుకున్నట్టే రాబోయే ఎన్నికల కోసం ఉమ్మడి పౌరస్మృతిని మోదీ ప్రభుత్వం ఎజెండాగా నిర్ణయించుకున్నదని ఆరోపించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్లాన్ ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లను రద్దుచేస్తూ సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసి మనుస్మృతిని దేశ పవిత్ర గ్రంథం గా ప్రవేశపెట్టాలని ఆర్ఎస్ఎస్ కుటిల యత్నాలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బోలుగూరి నరసింహ, బరిగెల వెంకటేష్, బూడిద సురేష్, వెంకటయ్య, బి. చంద్రమౌళి, సత్యం, ఉషయ్య, వేముల బుచ్చయ్య, బి. రమేష్, పి. శంకర్, పి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని వినతి

నాంపల్లి:ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా మండలంలోని గట్లమల్లేపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయురాలును పసునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు కేటాయించగా ఆ ఉపాధ్యాయురాలు అక్కడికి వెళ్లకుండా ఎలాంటి ఉత్తర్వులు లేకుండా పై అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వేములపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లి పనిచేస్తుందని, ఆమె వెంటనే కలెక్టర్, డీఈఓ చర్యలు తీసుకోవాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు శిలువేరు నారాయణ ఎంఈఓ గుర్వారావుకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో మండల ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, సంఘం సభ్యులు సాధిక్,విజయభాస్కర్, నరేష్, రవి ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

నల్గొండ కలెక్టరేట్ :మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కనీస వేతనం జీవో 60 ప్రకారం రూ. 19500 నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల 34వ రోజు సమ్మె సందర్భంగా తిప్పర్తి మండలం ఎంపీడీవో ఆఫీస్ ముందు ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించి 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్స్ వేతనంగా చెల్లించాన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్షులు పాలడుగు చంద్రయ్య, మరియమ్మ, పీరయ్య,వెంకన్న, ఖలీల్, నర్సింహ, గణేష్, లాలు, నాగరాజు, పర్శరాములు, హుస్సేన్, అంజయ్య, పి.సైదులు, లచ్చయ్య,యాదయ్య, ఎంకమ్మ,ప్రమీల, అంజమ్మ,కాసాని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూరు:చేనేత కార్మికుల సంక్షేమం కోసం మంత్రి కేటీఆర్ సంక్షేమ పథకాలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మార్కండేయ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘంరాష్ట్ర ప్రధానకార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోచం కన్నయ్య, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పోచం భిక్షపతి, కార్యదర్శి జిల్లా రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతకింది చంద్రమౌళి, సహాయ కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, ఎ.అమరేందర్, ఆర్.శ్రీనివాస్, ఆర్.సత్యనారాయణ,జె.సోమయ్య, టి.లక్ష్మణ్, ఎ.వెంకటేశం, బి.శ్రీను, డి.నరహరి, సిహెచ్.లక్ష్మయ్య, శ్రీను తదితరులుపాల్గొన్నారు.

అఖిలభారత యాదవ మహాసభ నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట:అఖిలభారత యాదవ మహాసభ, యాదవ యువజన సంఘం, యాదవ విద్యావంతుల వేదిక, యాదవ విద్యార్థి సంఘాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మహాసభ మండల అధ్యక్షులుగా తిరుగుడు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా జంగిలి నరసింహ, యాదవ యువజన సంఘం మండల అధ్యక్షులుగా మండలంలోని ఇంద్రపాల నగరానికి చెందిన తుమ్మల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా జినుకల స్వామి, కన్నెబోయిన రాజలింగం, విద్యావంతుల వేదిక అధ్యక్షులుగా జనం పల్లి గ్రామానికి చెందిన గోగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చల్ల ఆనంద్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులుగా సూరారం గ్రామానికి చెందిన ఆవుల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా మర్యాని మల్లేష్ లను ఎన్నికయ్యారు.

ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం పంతంగి టోల్గేట్ వద్ద జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టోల్‌గేట్ సిబ్బందికి , ఆగ్రామ ప్రజలకుఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందుల పంపిణీ చేశారు. అంతకుముందు ఆయుష్ ఆరోగ్య కరదీపకను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ఎండి నాగేశ్వరరావు, ఆయుర్వేదిక్ డాక్టర్ స్వాతి,టోల్గేట్ మేనేజర్ సంతోష్, ఎన్‌హెచ్ఏఐ అధికారులు భాను ప్రసాద్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలం ఎంపీపీ నిర్మల వెంకట స్వామి యాదవ్ జన్మదిన సందర్భంగా బస్వాపూర్ గ్రామంలో వారి నివాసం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కునూరు, చీమల కొండూర్, అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎంపీపీ ని కలిసి కేక్ కట్ చేయించి , శాలువ తో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు పాశం మహేష్, పల్లెర్ల జహంగీర్ , బత్క అశోక్ యాదవ్ లు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -రామన్నపేట

విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూఎస్పీసీ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి కోరారు. మంగళ వారం మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఐక్య పోరాట సంఘం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరు అనిల్ కుమార్, లింగయ్య, బొక్క వెంక రెడ్డి, కట్ట మల్లయ్య కట్ట కృష్ణ, ఎస్ కృష్ణయ్య, కిషన్, లలిత, శ్రీలత, యోగిత బాలి, చైతన్య భారతి, మంగమ్మ, అండాలు, విద్యా రాణి, రాధిక, అనురాధ, రవికిరణ్, బొడ్డుపల్లి రాములు, హైమావతి, వసతదేవి, శ్రీదేవి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



యుద్ధనౌక గద్దర్‌కు నివాళి

నార్కట్‌పల్లి:ఎంజీ యూనివర్సిటీ ఎన్ఎస్‌యుఐ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆవరణలో ప్రజా యుద్ధనౌక గద్దర్ కి నివాళి అర్పించారు ఈ. కార్యక్రమంలో అధ్యక్షులు నరేంద్ర వర్మ సభ్యులు , సర్దార్ రాజన్న ,సర్దార్ నాయక్,పరమేష్,మల్లేష్,ప్రవీణ్,, ఎంజీ యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

రామన్నపేట:మంగళవారం మండల కేంద్రంలో గద్దర్ చిత్రపటానికి ఉపాధ్యాయ ఐక్య పోరాట సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు బోయ రాములు, కంచి రవికుమార్ ,ఎం.వెంకటరెడ్డి, సిలువేరు అనిల్ కుమార్, బొక్క వెంకట్ రెడ్డి, కట్ట కృష్ణ, లింగయ్య, కట్ట మల్లయ్య కిషన్, ఎస్ కృష్ణయ్య, లలిత, శ్రీదేవి, విద్యా రాణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.